05ATP01_05ATP01.qxd 01-11-2025 PM 11:38 Page 1



## తాడిపత్రి ఎంపిడిఓ ఫాజిల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

- హిందూ ఐక్యవేదిక



నినాదాలు చేస్తున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

తాడిపత్రిలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఫాజిల్ తన కార్యాలయంలో ఒక మతాన్ని ప్రతిబింబించేలా బోర్డు ఏర్పాటు చేయడంపై హిందూ ఐక్యవేదిక సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హిందూ ఐక్యవేదిక సభ్యులు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకొని ఈ విషయంపై ఆరా తీశారు. ఎంపిడిఓ అందుబాటులో లేకపోవడంతో ఇలా ప్రభుత్వ కార్యాలయంలో చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎంపిడిఓ లేకపోవడంతో ఫోన్‌లో కూడా అందుబాటులోకి రాకపోవడంతో ఇఓఆర్‌డిని ప్రశించగా వెంటనే స్పందించి ఆ యొక్క బోర్డును వారి సిబ్బందితో నల్లరంగుతో కొట్టివేయడం జరిగింది. ఇటువంటి చర్యలకు పాల్పడిన ఎంపిడిఓ ఫాజిల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో చేయడం ఎంతవరకు సమంజసమని అధికారులు గుర్తు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సంఘం సభ్యులు పోతుల గంగాధర్‌యాదవ్, పరిశె నారాయణస్వామి, కపురం హనుమంతరెడ్డి, ఓబిరెడ్డి, వాసి శేఖర్, వేణుగోపాల్, సత్యేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ విజయ్‌కుమార్

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో శనివారం వార్డు కౌన్సిలర్ విజయ్‌కుమార్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచనల మేరకు 33వ వార్డులోని వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, పెన్షన్లను పంపిణీ చేశారు. నందలపాడులో మొత్తం 322 పెన్షన్లు ఉండగా వాటిలో వృద్ధాప్య, వితంతు పెన్షన్లు 245, 15 వేల రూపాయల ప్రకారం నలుగురు డిఎంహెచ్‌ఓ పెన్షన్లు, 58 వికలాంగుల పెన్షన్లకు గాను మొత్తం 14,58,500 రూపాయలను వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అలాగే నూతనంగా దయాలిసిస్ పెన్షన్ ఒకటి, స్పౌజ్ పెన్షన్ ఒకటి మంజూరవడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ శబ్బీం, సిబ్బంది రామయ్య, కవిత, అపర్ణ, ఇబ్రాయిల్, రామాంజినేయులు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలకొండ వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని తుమ్మలకొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కొత్తపేట గ్రామానికి చెందిన సద్దల లక్ష్మీపతిరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల కొండపై సాక్షాత్తుగా వెలసిన వైకుంఠ వేంకటేశ్వరస్వామి పద్మావతమ్మ విగ్రహాలకు వేదపండితులు అభిషేకాలు ఆలయ అభివృద్ధి చైర్మన్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత ఏడాది చోరీకి గురైన మూల విగ్రహాలు పోలీసులు స్వాధీనం చేసుకుని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీపద్మావతి అమ్మవారి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించామని స్వాములవారికి ప్రాణ ప్రతిష్ఠ చేయించామని ఆలయ కమిటీ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు అశ్వత్‌కుమార్, గోపిశెట్టి శ్రీనివాసులు, మేకల చలపతి, నాగార్జున, శేఖర్, సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, మహేష్‌రెడ్డి, దిలీప్‌కుమార్, చంద్రశేఖర్, జయరాజ్‌కుమార్, రవినాయక్, అర్చకులు వెంకటరమణ, తుమ్మల గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌ను తనిఖీ చేసిన సూపర్వైజర్

అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త



అంగన్ వాడి సెంటర్లో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండలం కురుకుంట గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రాన్ని సూపర్వైజర్ భారతి శనివారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలను మీకు భోజనం రుచికరంగా పెడుతున్నారా, మీ టీచర్ మీకు చదువు బాగా చెపుతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీచర్ శిరీష కు పని సమయంలో కేంద్రానికి వచ్చిఅంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు రుచికర భోజనం అందించడంతోపాటు విద్యను బోధించాలని తెలిపారు.

## కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయంకు పీఠాధిపతి రాక



కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో పీఠాధిపతితో ఆలయ కమిటీ ముఖ్యులు

అనంతపురం కల్చరల్, నవంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక హెచ్ఎల్సీ కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయానికి కర్ణాటక రాష్ట్రం మైసూరు ప్రాంతం తలకాడుకు చెందిన గజారణ్య క్షేత్రం పీఠం శ్రీ బాలకృష్ణనంద మహాప్రస్థానం తరుపున పీఠాధిపతి గోవిందా నంద సరస్వతి స్వామి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయ కమిటీ మిత్రులు విజయ్ కుమార్, ప్రసాద్, అనంతపురం జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు అయిన ప్రముఖ పురోహితుడు లక్ష్మినరసింహ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం యువత శ్రమించాలి

- జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్




ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల యూనిట్ 2 మరియు ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కురుగుంట గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ జిల్లా కలెక్టర్‌కి పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం నందు విద్యార్థులు పాల్గొనడం హర్షనీయమని నేను కూడా విద్యార్థి దశలో ఎన్ ఎస్ ఎస్ నిర్వహించే ప్రత్యేక శిబిరం నందు పాల్గొన్నానని మిమ్మల్ని చూడగానే నాకు పాత రోజులు గుర్తుకొచ్చాయని ఈ శిబిరాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను గ్రామంలోని ప్రజలకు ఇంటింటికి తిరిగి ఆహ్వాన అందించడం ద్వారా వారిని చైతన్యవంతులు చేసిన వారవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ సర్దార్ వలి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నారాయణస్వామి, బిజెపి ఎస్టి మోర్చా నాయకులు రంజిత్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో వాహనాల ముమ్మర తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 1 ప్రభావతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ లు నిర్వహించిన పోలీసులు రహదారి భద్రతా నియమాఅమలులు అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా వెహికల్ చెకింగ్. అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు జాతీయ రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు ఇచ్చారు . పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరికలు చేశారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేసిన పోలీసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలపై తగు హెచ్చరికలు చేశారు.

## ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ వృధా కాకుండా మన ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈకేవైసి ప్రక్రియను పరిశీలించిన పిడి



ఈకేవైసి ప్రక్రియను పరిశీలిస్తున్న పిడి సలీంబాష

పుట్లూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో ఉపాధి హామీ కూలీలకు చేస్తున్న ఈకేవైసి ప్రక్రియను శనివారం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీంబాషా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మడుగుపల్లి, అరకటవేముల గ్రామాల్లో పర్యటించి ఉపాధిహామీ సిబ్బందికి త్వరగా ఈకేవైసి పెండింగ్ లేకుండా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసి ఆంజనకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా చిరుసత్కారం

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త



కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న ఆంజనేయులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జరిగిన యూనిటీ మార్చు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు చిరుసత్కారం స్వీకరించారు.

## రాయల్టీ లేని వాహనాలు పట్టివేత

యాడికి, నవంబర్ 1 ప్రభాతవార్త

యాడికి మండలం మీదుగా శనివారం అక్రమంగా తరలివెళుతున్న ప్రభుత్వ రాయల్టీలేని వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్‌ను పోలీసులు అదుపులోనికి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళ్యాశ్యాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగువారి భాష సాంస్కృతులు నిర్లక్ష్యానికి గురైనందున తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఉద్యమించారని చివరికి అమరజీవి పొట్టి శ్రీ రాములు ఆత్మ త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1వ తేదిన ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిందని, తర్వాత నిజాం రాష్ట్రంలో భాగమై తెలంగాణ ప్రాంతంతో కలిసి హైదరాబాద్ రాజధానిగా 1956 నవంబర్ 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి యువత చేతిలో ఉందని స్వర్ణాంధ్ర సహకారంతో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. చరిత్ర విభాగాధిపతి డా.పి.చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి దారి తీసిన పెద్ద మనుషుల ఒప్పంద తీర్మాణాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.యు.శంకర్, డా.కె.రవీంద్ర, డా.నాష్రిన్ షాహిదీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు అడపా రఘునాథ ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు

నంబులపూలకుంట, నవంబర్ 1 ప్రభాతవార్త



అడపా రఘునాథ

మండల పరిధిలోని పెదరాంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ అడపా రఘునాథ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన నిమిత్తం కదిరి నియోజకవర్గంకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు అడపా రఘునాథ మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ కృషితో రాష్ట్రం అభివృద్ధి పతంలో దూసుకుపోతోందన్నారు. అదే విధంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త



పూజలకు హాజరైన దృశ్యం

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సర్జరీ విజయవంతం కావడంతో పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, వైస్ ప్రెసిడెంట్ వంకదారి రాజా, మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్ భూమా నాగరాగిణి పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని 21వవార్డు టైలర్స్‌కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ టి.హుస్సేన్‌బాష శనివారం లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిప్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డులోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టి.హుస్సేన్‌బాష, సచివాలయం ఉద్యోగి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన డబ్బు - మన లెక్క యాప్‌పై సిబ్బందికి అవగాహన



నూతన యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్

యాడికి, నవంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో శనివారం ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో "మన డబ్బు - మన లెక్క" నూతన యాప్‌పై వెలుగు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇందులో డ్వాక్రా సంఘంలోని ప్రతి సభ్యురాలి యొక్క వ్యక్తిగత ఆర్థిక, జీవనోపాదుల సమాచారం "ఈ" నారీ, 10 సంఘాలకు ఒక "ఈ" నారీని ఎంపిక చేసుకుని వారి సమాచారం సభ్యురాలి చరవాణిలో నిక్షిప్తం చేయుటకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు, ర్యాలీలు ప్రజాప్రతినిధులచే అవగాహన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సంఘం సిసిలు సుధాకర్, మల్లికార్జున, పుల్లయ్య, లక్ష్మయ్య, పద్మావతి, అకౌంటెంట్ ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

పెద్దవడుగూరు, నవంబర్ 1 ప్రభాతవార్త




పెద్దవడుగూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సర్వ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ఆకాశదీప దర్శనము కార్యక్రమాన్ని చేపట్టారు.

## 7 మంది జూదరులు అరెస్ట్

తాడిపత్రిటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో జూదమాడుతున్న వారిని శనివారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి జూదమాడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10,700 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## కాశీబుగ్గ దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఆగ్రహం




సభలో మౌనం పాటిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, తదితరులు

కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

కాశీబుగ్గ దుర్ఘటనను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. శనివారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సత్యసాయిజిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సభ ప్రారంభం లోనే కాశీబుగ్గలో 9 మంది చనిపోవడం చాలా దురదృష్టకరమని, అందుకు బాధ్యులైన వారిని కష్టడికి తీసుకోవాలని ఇప్పటికే అధికారులను ఆదేశించాం, ఘటనపై సీరియస్‌గా చర్యలు తీసుకుంటామన్నారు. ఓ ప్రైవేట్ వ్యక్తి దేవాలయాన్ని నిర్మించి పూజలు జరిపిస్తున్నారని, పోలీసు బందోబస్తు లేకుండా పూజలు నిర్వహించడం, కార్తిక మాసం కావడంతో భక్తుల రద్దీ పెరిగిందన్నారు. ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే పోలీసు బందోబస్తు వచ్చి సరైన భద్రత చర్యలు తీసుకోకపోవడం కారణంగానే తొక్కిసలాట జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయారన్నారు. మనమందరం నిమిత్త మాత్రులమేనని చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. దేవుని సన్నిధిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి రెండు నిమిషాలు మౌనం పాటించాలని చంద్రబాబు సూచించడంతో సభలో పాల్గొన్న వారు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

సోమల ప్రకాష్ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేత

ముదిగుబ్బ నవంబర్ 1 ప్రభాతవార్త

పులివెందుల పుట్టపర్తి 342 జాతీయ రహదారి విస్తరణ కారణంగా భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందించాలని రాష్ట్ర బిజెపి రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పత్రం అందజేశారు శనివారం తలుపులలో జరిగిన సభలో ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలిసిన సోమల ప్రకాష్ ముదిగుబ్బ మండలంలో మండల కేంద్రంలో రహదారి విస్తరణకు భూము లు కోల్పోయినరైతులు రైతుల తరఫున పలు సమస్యలను వివరించారు ఈ సందర్భంగా సోమల ప్రకాష్ మాట్లాడుతూ రైతుల జీవనాధారం అయిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అయితే ఎకరాకు కేవలం 9.20 లక్షలు మాత్రమే నష్టపరిహారం చెల్లించిందన్నారు ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం భూమి ఎకరాకు కనీసం ఒక కోటి 20 లక్షలు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు కోట్ల రూపాయలు విలువ చేసే భూములను తక్కువ ధరకే ప్రభుత్వం తీసుకోవడం రైతులపై తీవ్ర అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే న్యాయం చేయాలని కోరారు రైతులు ప్రభుత్వంపై నమ్మకం ఉంచారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకో నేల ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు

## సకాలంలో పింఛన్ పంపిణీ చేశాం

కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా.

అనంతపురం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త



పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని పెన్షన్ దారులకు అందరికీ సకాలంలో పింఛన్లు పంపిణీ చేశామని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారులకు అందిస్తున్న పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయతీలోని పెన్షన్ దారులకు సచివాలయ సిబ్బంది పింఛన్లను సకాలంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు, విద్యార్థులకు విద్య వైద్యం దూరం చేస్తోంది

- ఎంపీటీసీ మహబూబ్ బీ

అనంతపురంరూరల్,నవంబర్ 01 ప్రభాతవార్త



రుద్రంపేట లోని వైయస్సార్ కాలనీలో సంతకాల సేకరిస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు, అదే విధంగా వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు వైద్యం, వైద్య విద్యను దూరం చేయడానికి సిద్ధమవుతుందని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ వలి పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ వైస్సార్ కాలనీ ప్రైవేట్ ల్యాండ్ లో శనివారం వైయస్సార్సీపి జిల్లాఅధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటిసంతకాలప్రజఉద్యమము కార్యక్రమం నిర్వహించి, ఎంపీటీసీ పరిధిలోని ఇంటింటికి పోయి ప్రజలతో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరంకు వ్యతిరేకంగా సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, కాజా, నాగరాజు, శిక్షావలి, షాషావలి, నాగమణి, ఆరిఫా, జయమ్మ, సిమ్మి పాల్గొన్నారు.

## అవినీతి లేని సమాజాన్ని నిర్మూలిద్దాం

నంబులపూలకుంట, నవంబర్ 1 ప్రభాతవార్త




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విజిలెన్స్ అవగాహన వారోత్సవాల భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పలు ప్రాంతాల నుండి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫ్ల కార్డుల ద్వారా మండల ప్రజలకి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ యం.కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి పౌరుడు బాధ్యత కలిగి ఉండాలని అలాగే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు నిజాయితీగా ఉండాలని అవినీతి లేని దేశం కోసం పాటుపడాలని, చెడును ఆపాలని ఆయన తెలియజేశారు.

మేనేజర్ భాను ప్రకాష్, ఉద్యోగ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు. వీరు కల్పించిన అవగాహన కార్యక్రమాలకు మండల ప్రజలు విశేషంగా స్పందించడం జరిగింది.

## హైజంప్‌లో వెంకటంపల్లి విద్యార్థిని ప్రతిభ

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వెంకటంపల్లి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కంసల మానస, బత్తలపల్లిలో శుక్రవారం నిర్వహించిన ఎస్‌జిఎఫ్ డివిజనల్ సెలక్షన్లలో అండర్-17 బ్యాట్మింటన్ పోటీల్లో నాలుగో స్థానం, అండర్-17 హై స్కూల్ పెరి జంప్‌లో మొదటి స్థానం సాధించింది. మానస చేన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. విద్యార్థిని ప్రతిభ సాధించడం పట్ల ఉన్నత పాఠశాల పిడి లీలరాయల్, అబ్జర్వర్ పిడి శంకర్, సీనియర్ పిడి రమేష్, డివిజనల్ కోఆర్డినేటర్ నాగరాజు, తండ్రి కంసల నారాయణస్వామి విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఎంపికైన మానసకు ఒకటవ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి పోటీలలో అండర్-14, 17, స్మష్ అకాడమీ నిర్వహించే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారని తెలియజేశారు.

## ఒకే రోజులో 93 రికార్డ్ స్థాయిలో పెన్షన్లు పంపిణీ :ఎంపీడీవో వెంకట రంగారావు

తాడిమర్రి నవంబర్ 1(ప్రభాతవార్త)



పెన్షన్ పంపిణీ వివరాలు వెల్లడిస్తున్న ఎంపీడీవో వెంకట రంగారావు

మండల వ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రికార్డు స్థాయిలో పంపిణీ చేయడం జరిగిందని 93 మంది లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయడంతో లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కనిపించిందని ఎంపీడీవో వెంకట రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఏ కారణం చేతనైనా శనివారం పెన్షన్ పొందలేని లబ్ధిదారులకు తిరిగి సోమవారం పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. పెన్షన్ల పంపిణీలో ఆత్మకూరు గ్రామంలో బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, తాడిమర్రి గ్రామంలో బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, జనసేన మండల కన్వీనర్ ఎర్రమల మోహన్ గౌడ్ అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు

## కాశీబుగ్గలో భక్తులు మృతి చెందడం బాధాకరం...

మడకశిర టౌన్ నవంబరు 01 ప్రభాతవార్త.

శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీ నేపథ్యంలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో భక్తులు మృతి చెందడం బాధాకరం అని అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ:మృతిచెందిన భక్తులకు సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మృతిచెందిన, గాయపడిన భక్తుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలబడుతుంది అన్నారు.

## నేత్రదానంతో మరో రెండుకుటుంబాలకు వెలుగులు

ధర్మవరంటౌన్, నవంబరు1 ప్రభాతవార్త



నేత్రాలను దానం చేస్తున్న కుటుంబసభ్యులు

పట్టణంలో తొగటవీధికి చెందిన పెద్దకోట్ల రామకృష్ణ(70) శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న యువర్స్ ఫౌండేషన్ సభ్యులు మృతిచెందిన కుటుంబసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారి కుటుంబసభ్యుల సహకారంతో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కుళ్లాయప్ప, కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. నేత్రదానంతో మరో రెండుకుటుంబాలకు వెలుగులు నింపి పునర్జమ్మ కలిగించినట్లు అయిందని యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పోలాప్రభాకర్, సభ్యులు శ్రీనివాసులు, వెంకటనారాయణలు అన్నారు. నేత్రాదానికి సహకరించిన మృతుని భార్య నాగరత్న, కుమారుడు రాజేంద్రకు యువర్స్ పౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ధర్మవరం రూరల్ అక్టోబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న పాఠశాల యాజమాన్యం విద్యార్థులు

పట్టణంలోని రుషి విద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు నడుమ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలప్రధానోపాధ్యాయులు స్వరూప సింగ్ డిన్ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్మరించుకుంటూ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష ఆంధ్ర జాతి చాలా ప్రాచీనమైనదని ఆ చరిత్ర తెలుసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీంద్ర పాఠశాల ఉపాధ్యాయులు ఏవో. రంగారెడ్డి, పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటిలో బత్తలపల్లి వాసులకు చోటు

బత్తలపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



చల్లా మహేష్ నాయుడు., కమతం ఈశ్వరయ్య

వైఎస్సార్సీపీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటిలో వివిధ హోదాలలో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల వాసులకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చోటు కల్పించినట్లు ఖపార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన చల్లా మహేష్ నాయుడును రాష్ట్ర యూత్ విభాగం కార్యదర్శిగానూ, యర్రాయపల్లి గ్రామానికి చెందిన కమతం ఈశ్వరయ్యను రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగానూ నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో రాష్ట కమిటిలో చోటు కల్పించిన పార్టీ అధ్యక్షులుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీచరణ్ కు, పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. రాష్ట్ర కమిటిలో చోటు దక్కించుకున్న వారికి పలువురు అభినందనలు తెలిపారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవిత

రొద్దం. నవంబర్ 1 ప్రభాతవార్త



బోయ రామన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి సవిత.

గత కొన్ని రోజుల క్రితం సుబ్బరాయప్ప గారి కొట్టాల గ్రామానికి చెందిన బోయ రామన్న ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే రొద్దం పర్యటనకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్త లక్ష్మీనారాయణ ఇంటి వద్దకు వెళ్లి వాళ్లను పరామర్శించి ధైర్యం చెబుతూ సంఘటన వివరాలను తెలుసుకొని ఓదార్చడం జరిగింది పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసింది ఈ కార్యక్రమంలో నరహరి చిన్నప్పయ్య చంద్రమోళి మాధవ నాయుడు వెంకటరామిరెడ్డి వీరాంజనేయులు క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే , మాజీఎమ్మెల్సీ

మడకశిర టౌన్ నవంబరు 01 ప్రభాతవార్త.



శ్రీకృష్ణదేవరాయ విగ్రహ భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర పట్టణంలో శనివారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటులో భాగంగా భూమి పూజ కార్యక్రమాన్ని కాపు, బలిజ కులస్తులు పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ, గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిట్టిగా వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కళ్ళుమరి నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతో నాయకులకు బలిజ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమం లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కాపు, బలిజ, కులస్తులు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 3 నుండి సబ్సిడీ విత్తన పప్పు శనగ పంపిణీ

వజ్రకరూర్ నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం అందించనున్న25 సబ్సిడీ పప్పు శనగను సోమవారం(ఈనెల 3) నుండి రైతులకు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి వెయ్యి క్వింటాళ్ల రబి11 రకం పప్పు శనగ విత్తనాన్ని కేటాయించినట్లు అయన తెలిపారు. క్వింటాలు పప్పు శనగ పూర్తి ధర రూ. 7800 కాగా 25 సబ్సిడీ రూ. 1950 పోను మిగిలిన రైతరూ. 5850 రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి అర్థ ఎకరాకు ఒక 20 ల బస్తా చొప్పున గరిష్టంగా 10 బస్తాలు ఒక రైతుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. విత్తన పప్పు శనగ కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ నంబర్ కు లింక్ అయినా మొబైల్ తీసుకొని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## మంత్రిచోరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం

మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు

కేజీబీవీకి వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

బత్తలపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు

నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో పరిష్కరిస్తున్నామని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని సంజీవపురం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబివి)లో త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టి కి విద్యార్థులు, సిబ్బంది తీసుకెళ్లారు. ఈ విషయం పై దృష్టి సారించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇంచార్జి హరీష్ బాబు శనివారం కెజిబివిని సందర్శించి ప్రిన్సి పాల్ గుల్జార్ బేగం కు అందజేశారు. ఈ సందర్భంగా కెజిబివి లో ఇంటర్, పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఇంచార్జి హరీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకోసం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతేకాకుండా మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మోళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు ఉన్నత పాఠశాలలో వివిధ కార్పొరేట్ సంస్థల సి ఎస్ ఆర్ నిధులతో ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు, మరుగుదొడ్లు నిర్మించి వినియోగంలోకి తెచ్చామన్నారు. ఇక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో విద్యార్థులకు మంచి చేయాలన్న ధ్యేయంతో ఇక్కడ మంచి నీటి సురక్షిత పథకం అమలు చేయిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు మంచి విద్యా బోధన పొందేందుకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. అనంతరం కేజిబివి లో నిత్యావసర సరుకులు, కాయగూరలు,ఇతర స్టాక్ రికార్డు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుల్జార్ బేగంతోపాటు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త




పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని శనివారం తెలుగు భాష ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర సాధనకు ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రులకు దేశ చిత్రపటంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం వెలకట్ట లేనిదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుళ్లాయిబాబు, కార్యదర్శి రామ్మోహన్, నాయకులు షెక్షావలి, నారాయణరెడ్డి, నారాయణశెట్టి, దేవదాస్, చెన్నారెడ్డి, స్వామిదాస్, హసన్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

-భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కర్తీక శుద్ధ ఏకాదశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ...వివాహిత ఆత్మహత్య

గోరంట్ల నవంబర్ 1 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బోయ రామప్ప భార్య బోయ పర్వతమ్మ(40) శుక్రవారం సాయంత్రం జిల్లేడు పాలు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ షేక్షావలి తెలిపారు. వివరాలు కెళ్తే గొల్లపల్లి గ్రామానికి మృతురాలు పార్వతమ్మ కొంత కాలంగా అనారోగ్యానికి గురై మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, శుక్రవారం తమ ఇంటి సమీపంలో ఉన్న జిల్లేడు చెట్టు వద్ద ఆ పాలు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వెంటనే గోరంట్ల ప్రభుత్వ తరలించి ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించాలని శుక్రవారం రాత్రి అక్కడ చికిత్సలు పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

## ప్రశాంతి నిలయంలో వైద్య శిబిరం ప్రారంభం

పుట్టపర్తి రూరల్ నవంబర్ 01 ప్రభాతవార్త



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్జే రత్నాకర్.

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి శత జయంతి వేడుకలకు వచ్చే భక్తుల కోసం వైద్య శిబిరాన్ని మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. శనివారం సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రశాంతి నిలయంలోని నార్త్ బ్లాక్ 01 ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జె రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి ఏటా గురు పూర్ణిమ సందర్భంగా నిర్వహించే మెడికల్ క్యాంపును శత జయంతి ఉత్సవాల సందర్భంగా నవంబర్ 1 నుండి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ నుండి 67 మంది, సేవా సంస్థల నుండి 145 మంది వివిధ విభాగాలకు చెందిన వైద్యులు నిపుణులు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. రోగులకు అవసరమైన జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీ, పల్మోనాలజీ, నివిగి, పాడియాట్రీ తదితర విభాగాలకు చికిత్సను అందించి మందులను సైతం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుల బృందం తో పాటు, నేషనల్ సర్వీస్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్ర వాహనం..డీ

రొళ్ల నవంబర్ 1 ప్రభాత వార్త:



మృతిచెందిన గోవింద్ రాజ్ దృశ్యం

మండలంలోని భాజంప్నాళ్య గ్రామ సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు ఆటో డ్రైవర్ అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పారు.రొళ్ల వైపు నుంచి కర్ణాటక కంబదహళ్లికి చెందిన గోవింద్ రాజ్(30) వ్యాపారం నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో రత్నగిరి వైపు నుంచి వస్తున్న ఆటో రోడ్డు మలుపు వద్ద ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు గోవిందరాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.అనంతరం ఈ ప్రమాదంపై గోవిందురాజు సోదరుడు చంద్రశేఖర్ ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏఎస్ఐ ఇదియతుల్ల పేర్కొన్నారు.

## ఈనెల 7న భారతజాతీయహాకీ శతాబ్ది ఉత్సవాలు




హాకీక్రీడాకారులతో కలిసి మాట్లాడుతున్న ఏపీ హాకీ అసోషియేషన్ వైస్ ప్రసిడెంట్ బంధనాథంసూర్యప్రకాష్

ధర్మవరంటౌన్, నవంబరు1 ప్రభాతవార్త

భారతహాకీ శతాబ్ది ఉత్సవాలను పురష్కరించుకుని ఈనెల 7న ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం లో శతాబ్ది ఉత్సవా లను సత్యసాయి జిల్లా హాకీ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఏపీ హాకీ అసోషియే షన్ వైస్ ప్రసిడెంట్ బంధనాథంసూర్యప్రకాష్ తెలిపారు. శనివారం ఉత్సవాల నిర్వహణపై కళాశాల మైదానంలో ఆయన హాకీక్రీడాకారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతహాకీ ఉత్సవాల నిర్వహణలో దేశవ్యాప్తంగా ఒకే రోజే 1000హాకీమ్యాచ్ లు నిర్వహిస్తున్నారని, ధర్మవరంలో కూడా హాకీ క్రీడ నిర్వహిస్తామన్నారు. అదేరోజు ధర్మవరం నుండి హాకీలో రాష్ట్ర, జాతీయస్థాయి లో పాల్గొన్న పూర్వక్రీడాకారులను ఘనంగా సత్కరించే కార్యక్రమం ఉంటుందన్నారు. మనదేశంలో హాకీక్రీడలో 1928 నుంచి 1964వరకు ఏడుసార్లు ఒలింపిక్స్ బంగారు పతకం సాధించిందని, తిరిగి 1980లో మరొక్కసారి బంగారుపతకం సాధించినట్లు గుర్తుచేశారు. యువతలో జాతీయక్రీడ హాకీపై ఆసక్తి పెంచాలనే ఆశయంతో శతాబ్దిఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున పట్టణంలో హాకీక్రీడాకారులు, ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాకీసత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీప్రసాద్, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, చందు, మారుతి, హాకీకోచ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి, ఎంపీ

-ఆమిద్యాలలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ తీరుపై ఆరా

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



ఆమిద్యాల గ్రామంలో వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శనివారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన వారు తొలుత పలువురు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్ మొత్తాలను పంపిణీచేసి నెలనెలా పింఛన్లు పంపిణీ జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నెలకు 4వేల రూపాయలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మంత్రి సవిత

రొద్దం. నవంబర్ 1 ప్రభాతవార్త



తలారి హనుమంతపుకు నివాళులు అర్పిస్తున్న మంత్రి సవిత తెదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తలారి హనుమంతప్పకు మంత్రి సవిత పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించింది మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి హనుమంతప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించడం జరిగింది విషయం తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెదేపా నాయకులు ఉదయాన్నే భౌతికాయం వద్దకు చేరుకొని తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ హనుమంతప్ప కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేస్తూ అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఒకటవ తారీఖునే ఎన్టీఆర్ భరోసా పింఛన్



పింఛన్లను పంపిణీ చేస్తున్న లక్ష్మీనారాయణ

మడకశిర నవంబర్ 01 ప్రభాతవార్త:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తూ ముందుకు సాగుతూ క్రమం తప్పకుండా ప్రతినెల ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తోందని రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణ అన్నారు. అందులో భాగంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. శనివారం ఉదయమే మడకశిర మండలం మెళవాయి పంచాయతీ జక్కేపల్లి మరియు గుడ్డంపల్లి గ్రామాలలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పింఛన్లు వృద్ధులకు భరోసా

రొళ్ల నవంబర్1 ప్రభాతవార్త:



పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర కన్వీనర్ పాండురంగ

ప్రభుత్వం ఇస్తున్న ఎన్టీఆర్ పింఛన్లు వృద్ధులకు పెద్ద భరోసా అని రాష్ట్ర కుంచిట్టిగ ఒక్కలిగ సాధికార సమితికన్వీనర్ పాండు రంగప్ప అన్నారు. శనివారం ఆయన రొళ్ల మండలంలోని హుల్లి కుంట గ్రామ పంచాయతీ వన్నారనపల్లి గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ..ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతుందని పింఛనుదారులకు ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు స్థానికటీడీపీశ్రేణులు పాల్గొన్నారు.

## గుత్తిలో స్కూటీలో ఉంచిన రూ.6 లక్షలు నగదు చోరీ

గుత్తి, నవంబర్ 1 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌లో ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానం వద్ద స్కూటీలో వుంచిన 6లక్షల రూపాయల నగదు చోరీకి గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలం కాశేపల్లి గ్రామానికి చెందిన ఓబులరెడ్డి అనే వ్యక్తి గత కొంతకాలంగా గుత్తిలోని బిసి కాలనీలో నివాసంఉంటున్నాడు. అతడు ఇటీవల అయ్యప్పమాల ధరించాడు. తాను ఇతరులకు బాకీ ఉన్న డబ్బులు చెల్లించాలని, తనకు ఉన్న భూమిని విక్రయించి సొమ్ము 6 లక్షల రూపాయలను తన స్కూటీలో ఉన్న డిక్కీలో భద్రపరిచాడు. అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వామివారి దర్శనం చేసుకుని అప్పు చెల్లించాలని బయటికి వచ్చిన పిమ్మట తన స్కూటీలో ఉంచిన నగదు చోరీ అయినట్లు గమనించి లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇన్‌చార్జ్ మంత్రిని గజమాలతో సన్మానించిన... గోరంట్ల జనసేన నాయకులు

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడానికి శనివారం గోరంట్ల పట్టణం రాజీవ్ కాలనీకి విచ్చేసిన బిసి సంక్షేమ. జౌళి శాఖ మంత్రి సవితమ్మకు, సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ అనగాని సత్యప్రసాద్‌కు రాజీవ్‌కాలనీలో జనసేన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజీవ్ కాలనీ స్టోర్ డీలర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటేష్, పాగుతోట వెంకటేష్, మండల అధ్యక్షుడు సంతోష్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్. వాల్మీకి కుమార్ పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 01-11-2025 PM 11:12 Page 1



# పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో విశేష పూజలు

-కార్తీక శనివారం కావడంతో కిటకిటలాడిన ఆలయం

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాయి క్రిష్ణ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తికి వడల హారంతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి దర్శించుకొని అర్చనలు, పూజలు చేయించగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో పూర్ణానందస్వామి జయంతి వేడుకలు

-కొనసాగిన అభిషేకాలు, ప్రత్యేక పూజలు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని రేణుమాకులపల్లి రోడ్డులోగల భువనేశ్వరి ఆలయంలో పూర్ణానందస్వామి జయంతి వేడుకలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక మాసం ఏకాదశి శనివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం అభిషేకాలు, శ్రీసూక్త పారాయణం, స్వామి వారికి అష్టోత్తర శతనామావళి తదితర పూజల విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అర్చనలు చేయించగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు దాస నాగభూషణం, రమేష్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



పూర్ణానందస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పప్పుశెనగ కోసం ఆర్‌ఎస్‌కేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోండి

-మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఏవో బి.రామకృష్ణుడు

పప్పుశెనగ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని విత్తనం కావలసిన రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసి డబ్బులు చెల్లిస్తే విత్తనం అందించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పప్పుశెనగ క్వింటాల్ పూర్తి ధర 7,800 రూపాయలు కాగా రాయితీ 25శాతం 1,950 రూపాయలు పోనూ రైతు 5,850 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 20కేజీల ఒక బస్తా ధర 1,170 రూపాయలని అర ఎకరం భూమి ఉన్నవారికి ఒక బస్తా చొప్పున, ఆపై ఐదు ఎకరాల వరకు గరిష్టంగా 10 బస్తాల విత్తనం అందించడం జరుగుతుందన్నారు. మండలానికి 2,000 క్వింటాళ్ల విత్తనం కేటాయింపు జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు.

# మేజర్ గ్రామ పంచాయతీ ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

-అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూజలు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు, సిబ్బంది

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యా లయంలో శనివారం పంచాయతీ కార్య దర్శి ఎ.గౌస్‌సా హెబ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర 69వ అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఆయన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సీనియర్ ఎలక్ట్రీషియన్ గోపాల్ నాడు భాషా ప్రయుక్త రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలు, త్యాగాలు, తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు గురించి సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్, సామాజిక కార్యకర్తలు లెనిన్‌బాబు, ఓబులేసు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్ డివిజినల్ స్థాయి పోటీల్లో విద్యార్థులకు బంగారు, కాంస్య పతకాలు

-జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన నింబగల్లు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త



బంగారం, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఇంచార్జ్ హెచ్‌ఎం మునీంద్ర తదితరులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) గుంతకల్లు డివిజనల్ స్థాయి క్రీడాపోటీల్లో ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బంగారు, కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఇంచార్జ్ హెచ్‌ఎం మునీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ మంజునాథ్, ఎస్‌ఎంసీ ఛైర్మెన్ రామాంజినేయులు తెలిపారు. డిస్కస్ త్రో అండర్-14 విభాగంలో, 600 మీటర్ల పరుగు పందెంలో ఎస్.నరసింహులు బంగారు పతకాలు సాధించాడన్నారు. డిస్కస్ త్రో అండర్-17 విభాగంలో కె.నరసింహులు కాంస్య పతకాన్ని సాధించాడన్నారు. యోగా అండర్-14 విభాగంలో మోహన్, సాహిత్య, అండర్-17 విభాగంలో వైష్ణవి, హేమలత జిల్లా జట్లకు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

# నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కారించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త



పాడైన కల్వర్టును చూపిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని రాజప్ప బావి వీధిలో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు కాలనీవాసులు కల్వర్టు పాడైపోయిందని దాని స్థానంలో కొత్తది నిర్మించి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు గత కొన్ని రోజులుగా కల్వర్టు శిథిలమైపోయిందని దాంతో కాలనీవాసులు తరచు కాలువలో పడి గాయాల పాలవుతున్నారని రాత్రివేళ లో వృద్ధులు కూడా చాలా సందర్భాల్లో కిందపడి గాయాలయ్యాయని వివరించారు ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక మునిసిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ను సమస్యను తొందర్లోనే పరిష్కరించాలని సూచించారు అందుకు ఆయన కల్వర్టు నిర్మాణానికి తగినఏర్పాట్లుచేయిస్తానని త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు దాంతో కాలనీవాసులు తమ హర్షం వ్యక్తం చేశారు అలాగే కాలనీలో తాగుబోతుల అల్లరి మూకల ఆగడాలు పెచ్చుమిరి పోయాయని రాత్రి వేళల్లో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాను ఫిర్యాదు చేశారు ఇందుకు ఎమ్మెల్యే స్థానిక డిఎస్పి రవిబాబును పిలిచి కాలనీలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు స్థానిక నాయకులు వైపీ రమేష్ శర్మాస్ వలి రహీం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ధర్మవరంటౌన్, నవంబరు1 ప్రభాతవార్త

ధర్మవరం శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి శంషాద్ బేగం హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఆంధ్రరాష్ట్ర స్థాపనలో అహర్నిశలు శ్రమించిన నాయకులను స్మరించుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చివరగా జాతీయ గీతం ఆలపనతో కార్యక్రమం ముగిసింది.

# సోమందేపల్లి ఎంపీడీవో గా ప్రేమ్ కుమార్

సోమందేపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త



ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ కుమార్

మండల ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవోగా ప్రేమ్‌కుమార్ బాధ్యతలు తీసుకున్నారు, రాప్తాడు మండలం నుండి బదిలీఅయిన ప్రేమ్‌కుమార్ శనివారం సోమందే పల్లి Mpdoకార్యాలయంలోనూతన ఎంపీడీవో గా ఛార్జ్ తీసుకున్నారు, ఈ సందర్భంగా ల్కీ కార్యాలయ ఉద్యోగులు ప్రేమ్ కుమార్ ని స్వాగతం పలికారు.

# కళ్యాణదుర్గంలో ఏక్తా దివస్ కార్యక్రమం

కళ్యాణ్ దుర్గం టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త



కళాశాల సిబ్బంది ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన వేడుకలను స్మరించుకుం టూ శనివారం ఏక్తా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు కూడా అలాంటి జాతీయ సమైక్యత భావాలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శేషయ్య, అధ్యాపకులు రాధాకృష్ణ, చక్రవర్తి, ఈశ్వర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్, రవిశంకర్, గణేష్ విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుప్తా కళాశాల ట్రస్టీ అనారోగ్యంతో మృతి

- కళాశాల అధ్యక్షులు సభ్యులు నివాళులు

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త

అగళి కెజిఎ గుప్తా కళాశాల డిగ్రీ కళాశాల ట్రస్టీ మెంబర్ అక్బర్ అలీఖాన్ అనారోగ్యంతో మృతి చెందారు. అక్బర్ అలీఖాన్ కళాశాల అభివృద్ధికి నిరంతరం పాటు పడ్డారని గుప్తా కళాశాల అధ్యక్షులు గోవిందప్ప, కళాశాల వ్యవస్థాపక కుమారుడు వెంకటేష్‌బాబు అన్నారు. ట్రస్టీ అనారోగ్యంతో అలాలంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ట్రస్టు సభ్యులు నివాళులు అర్పించారు. కళాశాల అధ్యక్షులు గోవిందప్ప, కరస్పాండెంట్ హనుమంత రాయప్ప, అక్బర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, కళాశాల ఉపాధ్యక్షులు కృష్ణప్ప, కోఆర్డినేటర్ శివప్ప, కళాశాల ఉపాధ్యక్షులు రవికుమార్, ట్రస్టీలు రంగనాథప్ప, శేషాచలం, ప్రిన్సిపాల్ రఘురామ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు. అతని మృతి కళాశాల అభివృద్ధికి తీరని లోటు అన్నారు.

# నో బ్యాగ్ డేను తప్పనిసరిగా పాటించాలి - ఎంఈఓ

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హితోరి వికాసం నో బ్యాగ్‌డే కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా పాటించాలని ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. అందువల్ల అందరు నోడల్ టీచర్లు తమతమ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలను శనివారం తప్పని సరిగా పర్యవేక్షిస్తామని తెలిపారు. శనివారం గుర్తు పెట్టుకుని నో బ్యాగ్‌డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఎంఈఓ తెలిపారు.

# నేటి నుంచి ఉరవకొండలో సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు

-జెడ్పీ సెంట్రల్ హైస్కూల్ హెచ్‌ఎం, పీడీలు

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 2, 3 తేదీల్లో కమీషనర్ ఆఫ్ స్కూల్ గేమ్స్, డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతీప్రసాద్, రాఘవేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికల జట్లు పాల్గొంటున్నాయన్నారు. పోటీలు నిర్వహణకై అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

# చోరీ సొత్తును రికవరి చేసిన పోలీసులు

ధర్మవరంటౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త



ఆలయాల్లో చోరీ చేసిన ముగ్గురు దొంగలు అరెస్ట్

ధర్మవరం మండలంలో పలు దేవాలయాల్లో చోరీలకు పాల్పడి స్వామి వారి అభరణాలను ఎత్తుకెళ్లిన ముగ్గురు దొంగలను ధర్మవరం రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి చోరీ చేసిన సొత్తును రికవరి చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ శ్రీనివాసులు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..... జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ ఎన్. ప్రభాకర్ పర్యవేక్షణలో ఆలయాల్లో చోరీ సంఘటనలపై నిఘా వుంచడం జరిగిందన్నారు. చిగిచెర్ల గ్రామంలోని వీరముద్దప్ప స్వామి గుడి, అలాగే గొట్లూరులోని మహంకాళమ్మ గుడి, పెద్దమ్మ గుడి, రాంపురంలోని సత్యమ్మ గుడిలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారన్నారు. ఈ చోరీలపై నిఘా వుంచి అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన గురునాథం అంజయ్య, అదే గ్రామానికి చెందిన గురునాథం ఆంజనేయులు, అలాగే కర్ణాటకు రాష్ట్రం పావగడ తాలూక, ఎగువపల్లి గ్రామానికి చెందిన గురునాథం వెంకటేశ్వర్లను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. వీరి వద్ద నుంచి మొత్తం 30 వెండి గొడుగులు. (తూకం 340 గ్రాములు) 3 గ్రాముల తాళిబొట్లు2ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయ నతెలిపారు. పై ముగ్గురు దొంగలు రాత్రి పూట గ్రామాల చివర వున్న గుడులను రెక్కి చేసుకొని అనంతరం చోరీలకు పాల్పడేవారన్నారు. నిందితులను అరెస్ట్ చేయడంలో చొరవ చూపిన హెడ్ కానిస్టేబుల్ శివప్రసాద్, కానిస్టేబుల్ మురళీ, రామచంద్రనాయక్, అనీల్ కుమార్. బాలకృష్ణలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులు అభినందించారు.

# చేనేత కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ మంజూరు

సోమందేపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త



చేనేత పెన్షన్ అందజేస్తున్న దృశ్యం

మండలం కేంద్రంలో దుర్గా నగర్ లో రాష్ట్ర బీసీ సంక్షేమంనిలీజూ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షాన్ పంపిణీ చేయడం జరిగింది రాష్ట్రంలో అన్ని వర్గాలకు అర్హులందరికీ పెన్షన్లను అందజేస్తున్న ఘనత ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వందే అనే తెలియజేశారు. కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, భూత్ కన్వీనర్ నటరాజ చారి, గోరంట్లమార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగనా గోపాల్, కో కన్వీనర్ నారాయణ స్వామి, సచివాలయం వారు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులపై మోపిడిలో అవగాహన కార్యక్రమం

-పొగాకు ఉత్పత్తులను వినియోగించవద్దని సూచన

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో శనివారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు అసంక్రమిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ నాయక్, సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ గుట్కా, ఖైనీ, తంబాకు, పాన్ పరాగ్, దూమపానం, మద్యపానం లాంటి వాటికి అలవాటు పడితే నోటి క్యాన్సర్‌కు గురి కావాల్సి వస్తుందన్నారు. నిత్యం పోషకాహారం తీసుకొంటూ వ్యాయామం చేస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా అసంక్రమిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జి.శేఖర్, ఏఎన్‌ఎం అనూష, ఎంఎల్‌హెచ్‌పీ హెబ్సిబా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయాన్నే ఇంటి వద్దకు వృద్ధులకు పెన్షన్ పంపిణీ

- పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న జడ్పిటిసి

అగళి, నవంబర్ 1 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న జడ్పిటిసి ఉమేష్

తెలవారకనే ఇంటి వద్దకు వెళ్లి సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణీ చేశారు. అగళి, ఎంఎం పాళ్యం గ్రామాల్లో కొత్తగా వచ్చిన పెన్షన్ దారులకు 4వేల ప్రకారం పంపిణీ చేశారు. మండలంలోని అన్ని పంచాయితీల్లోని సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వైదవ్యులకు ఇళ్ల వద్దకే వెళ్లి ఉదయం 10 గంటలలోపు దాదాపుగా పెన్షన్ పంపిణీ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్‌తోపాటు మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, కార్యదర్శి దొడ్డే గౌడ్, నాయకులు కరియన్న, బూతరాజు, కసాపురంలో శివన్న, అల్లికెరలో రామన్న, ముత్తేపల్లిలో గురునాథ్ తదితరులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ పెన్షన్ దారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# టిడిపి నుండి తిరిగి సొంతగూటికి చేరుకున్న వైసిపి ఎంపీటీసీ రంగనాథ్

మడకశిర టౌన్ నవంబర్ 1 ప్రభాతవార్త.



మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో తిరిగి ఎంపీటీసీ వైసీపీ పార్టీలోకి చేరిన దృశ్యం.

మడకశిర మండల పరిధిలోని వై.బి. హల్లి పంచాయతీ ఎంపిటిసి రంగనాథ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. గత మూడు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీటీసీ రఘునాథ్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు బుజ్జగించి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేర్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీటీసీ రంగనాథ్ మాట్లాడు తూ టిడిపి ఒత్తిడి మేరకు చేరాను తప్ప నాకు వైకాపా అంటేనే ఇష్టమని ఆ పార్టీలను కొనసాగుతానని పేర్కొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నరసే గౌడ్, ఇన్చార్జి ఈరలక్కప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనంతరంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డిని కలిసిన వేణురెడ్డి

హిందూపురం నవంబర్ 1 ప్రభాతవార్త



మాజీ మంత్రి తో మాట్లాడుతున్న దృశ్యం

వైఎస్ఆర్సిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆ పార్టీ హిందూపురం నియోజకవర్గం ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి మర్యాద పూర్వకంగా శనివారం తిరుపతిలో కలిశారు. ఈ సందర్భంగా హిందూపురంలో జోరుగా వైసిపి చేపడుతున్న కార్యక్రమాల ప్రస్తావన రాగా పెద్దిరెడ్డి అభినందించారు.

# ఆవులదట్లలో డివిజన్ లెవెల్ కబడ్డీ క్రీడా పోటీలు

రాయదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త:



కబడ్డీ క్రీడలో పాల్గొన్న విద్యార్థులు

రాయదుర్గం మండల పరిధి లోని ఆవులదట్ల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికల కబడ్డీ క్రీడలు ఘనంగా నిర్వహించారు. ఈక్రీడలకు కళ్యాణదుర్గం నియోజకవర్గం మరియు రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండలాలనుంచి పాఠశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆవులదట్ల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విజయభారతి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా డివై ఈవో మల్లారెడ్డి సార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. మల్లారెడ్డి సార్ మాట్లాడుతూ కబడ్డీ క్రీడ యువతలో జట్టు భావన క్రమశిక్షణ ధైర్యం వంటి విలువలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అలాగే క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందని అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిఇఓ మల్లారెడ్డి తో పాటు రాయదుర్గం ఎంఈఓ వెంకట రమేష్ మరియు కనేకల్ ఎంఈఓ లక్ష్మన్న మరియు రాయదుర్గం ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శంకరన్న మరియు డివిజన్ లెవెల్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, స్థానిక ప్రజలు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున హాజరై పోటీలు ఉత్సాహంగా తిలకించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్లు తమ తమ ప్రతిభను కనబరిచాయి. ఈ క్రీడలో విజయవంతంగా జరగడానికి పిడి శివశంకర్ చాలా సహాయ సహకారాలు అందించి విజయవంతం అయ్యేలా కృషి చేశారని పాఠశాల హెడ్ మాస్టర్ విజయభారతి పేర్కొన్నారు.

# గోళ్ళ గ్రామ సమీపంలో రహదారి ప్రమాదం చిన్నారి మృతి

24 గంటల్లో ఇదే ప్రదేశంలో ఇద్దరి మృతి

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త



రహదారి ప్రమాదంలో బోల్తా పడిన కారు

కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని గోళ్ల గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందగా, తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గోళ్ళ గ్రామానికి చెందిన వన్నూరు స్వామి తన కుమారుడు పునీత్ రాజ్ (6)తో కలిసి పాతచెరువు గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై గోళ్ళ వైపు వస్తుండగా, ఎదురుగా వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. కారు పంట పొలాల్లో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వన్నూరు స్వామికి తీవ్ర గాయాలవగా పునీత్ రాజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు వెంటనే ప్రైవేటు వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అంబులెన్స్ ఆలస్యం కావడంతో గాయపడిన వారిని ప్రజలే ప్రైవేటు వాహనాల్లో ఆసుపత్రులకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే ప్రదేశంలో శుక్రవారం కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడటంతో శెట్టూరు కు చెందిన గొల్ల రాజప్ప మృతిచెందారు. అనంతపురం కళ్యాణదుర్గం ప్రధాన రహదారిపై ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో యాక్సిడెంట్ జోన్ గా పరిగణించి స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద చూచికలు ఏర్పాటు చేయాలని ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వాహన చోదకులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంతి నిలయంలో అలరించిన చతుర్వేద స్వర సంగమం

పుట్టపర్తి రూరల్ నవంబర్ 1 ప్రభాత వార్త :



జ్యోతి ప్రజలను చేస్తున్న ఆర్జె రత్నాకర్

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి సేవా సంస్థలు ఇండియా యువత నిర్వహించిన చతుర్వేద స్వర సంగమం అను గొప్ప వేద పఠన గాన కార్యక్రమం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. చతుర్వేద సారం ప్రదర్శన 4 వేదాలు మరియు సంగీతం యొక్క సమ్మిళితంగా ప్రదర్శించబడింది. ఈ ప్రదర్శనను మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యువత వేదం పఠించగా, వేదంలోని భావం ప్రతిబింబించేలా సంగీత స్వర ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 1800 మంది సాయి యువత పాల్గొన్నారు. తిరిగి సాయంత్రం నాద బ్రహ్మం అను సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓంకారం యొక్క విశిష్టతను తెలిపే విధంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది సాయి యువతతో పాటు, విద్యార్థులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



వేద పఠనం చేస్తున్న సాయి యువత

# ప్రజా పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి తహశీల్దారు శ్రీధర్

గుడిబండ నవంబర్ 1 ప్రభాతవార్త



తహశీల్దారు శ్రీధర్

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు శ్రీధర్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు హాజరవుతారని కావున కావున మండల ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో సంబంధించిన అధికారులకు అందించాలని అర్జీతో పాటు ఆధార్ కార్డు జెరాక్స్, ఫోన్ నెంబర్ జతచేయాలని ప్రజలను కోరారు.

